RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం 28 ఏప్రిల్ 2025
quicktodaynews.com


# ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

## నాగర్ కర్నూల్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

## ప్రాణాలుకోల్పోయిన భారతీయులకు కొవ్వొత్తులతో ర్యాలీ

**అచ్చంపేట, ఏప్రిల్ 27,(క్విక్ టు డే న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జమ్మూ కాశ్మీర్, పహల్గాం లోని పర్యాటక ప్రదేశాన్ని తిలకించేందుకువెళ్లిన యాత్రికులపై దాడిచేసిన ఉగ్రవాదులను అంతమొందించాలని నాగర్ కర్నూల్ తాలూకా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఉగ్రదాడిలో ప్రాణాలుకోల్పోయిన భారతీయులకు కొవ్వొత్తులతో ర్యాలీ తీసి నివాళులర్పించారు. ర్యాలీ లో భారత దేశం లో ఉగ్రవాదుల మూలాలు లేకుండా కూకటి వేళ్ళతో పెకించాలని వారు డిమాండ్,చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి శివ సీనియర్ ఫోటోగ్రాఫర్లు రమేష్, నేతాజీ గౌడ్, ప్రసాద్,శేఖర్, కపిలవాయి రాజు, ఋషిపాగ శ్రీను, రాఘవులు,నాగరాజు అజయ్ దేవగౌడ్ కిషోర్ భురాన్, రంజిత్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




